:: <u>"సుందరకాండ పఠనం" - మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ సంకీర్తన :: (16.11.2020)</u>

**01.** పల్లవి : శివుడంటే నేమి కేశవుడంటే నేమి ।
శివకేశవుల చిత్త స్థితి భేదమేమి ॥ ॥ శివుడంటే ॥

**02.** చరణం : రతిరాజు భ్రమలచే రట్టయ్యేదేమి ।
మతిమంతుడైతే ~~ఈ~~ మతభేదమేమి ॥ ॥ శివుడంటే ॥

**03.** చరణం : మంచువంటిది దేహమని ఎంచలేరు ।
మించు బోణుల గూడి విఱ్ఱవీగేరు ॥ ॥ శివుడంటే ॥

**04.** చరణం : ఆ మహాదేవుడే అచ్యుతుడాయే ।
శ్రీ మహావిష్ణువే శివ రూపమాయే ॥ ॥ శివుడంటే ॥

**05.** చరణం : స్వామి శ్రీ తరిగొండ నరహరి ఆయే ।
సామాద్రి వాసుడు శివ శంభుడాయే ॥ ॥ శివుడంటే ॥